# వాస్తవం డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శుక్రవారం 22.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# బొద్దింకల పార్టీ విప్లవం

## బూజుపట్టిన రాజకీయంపై డిజిటల్ ఉద్యమం

### ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త రికార్డు..

### కాంగ్రెస్, బీజేపీలను దాటేసిన 'కాక్రోచ్ జనతా పార్టీ'


వివరాలు 2లో


భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ వలన ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ అనే రాజకీయ ఉద్యమం, కేవలం నాలుగైదు రోజుల్లోనే కాంగ్రెస్, బీజేపీ వంటి దేశంలోని అతిపెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి 13.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది ఈ కాక్రోచ్ జనతా పార్టీ. ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు సోమరిపోతులుగా, బొద్దింకలుగా, సమాజ పరాన్నజీవులుగా మారిపోతున్నారని, వారంతా జర్నలిస్టులు, ఆర్‌టీఐ కార్యకర్తలు, సోషల్ మీడియా ముసుగులో వ్యవస్థలపై దాడులు చేస్తున్నారంటూ కామెంట్లు చేశాడు. అయితే దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, రూపాయి పతనం, ఇంధన ధరలు, పేపర్ లీకేజీల సమస్యలతో ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న యువతకు ఈ వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. ఇక వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే అనే వ్యక్తి ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది.



## వైభవంగా ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

పన్నెండు రోజుల పాటు కొనసాగే సరస్వతి అంత్య పుష్కరాలు గురువారం నాడు కాళేశ్వరం పుష్కరఘాట్‌లో వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఉదయం 5.43 గంటల పవిత్ర ముహూర్తంలో తొలిస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు శ్రీ గోవింద హరి తదితరులు పుష్కర ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పుణ్యస్నానమాచరించారు.భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లు కూడా పుష్కరస్నానం ఆచరించి వేద పండితులు ఆశీర్వాదాలు స్వీకరించారు.




వివరాలు 2లో


## చంద్రబాబుది తప్పుడు రాజకీయం

### హరికృష్ణ శవం వద్ద కేటీఆర్‌తో పొత్తు గురించి మాట్లాడలేదా?

### చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్



**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఏపీలో ఎవరిది గొడ్డలి పార్టీ? ఎవరిది గన్ కల్చర్? ఎవరివి హత్యా రాజకీయాలు అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని శవరాజకీయాలపై చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీపై బురద జల్లేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని మండిపడ్డాడు. టాపిక్ డైవర్ట్ చేసేందుకు కథలు అల్లుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ కుటుంబంలో ముగ్గురు బలయ్యారని.. హత్యా రాజకీయాలకు తాము బాధితులమని తెలిపారు. మా తాత, తండ్రి, బాబాయి ముగ్గురు చనిపోయారని.. కానీ మాపైనే తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మా తాత రాజిరెడ్డిని చంపింది టీడీపీ వాళ్లు కదా అని నిలదీశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాజిరెడ్డి హత్య జరిగిందని తెలిపారు. 1999 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజారెడ్డిని చంపేశారని పేర్కొన్నారు. వైఎస్సార్‌ను కేవలం పులివెందులకు కట్టడి చేసి, రాజకీయంగా లబ్ధి పొందాలన్నది ఇందులో రాజకీయ కోణమని ఆరోపించారు.రాజారెడ్డి కేసులో దోషులను హైదరాబాద్ టీడీపీ సెంట్రల్ ఆఫీసులో, ఎన్టీఆర్ ట్రస్ భవన్‌లో పెట్టి, అధికార దుర్వినియోగం చేసి, వారిని రక్షించింది ఎవరు అని జగన్ ప్రశ్నించారు. ఎవరిది క్రిమినల్ బ్రెయిన్ అని నిలదీశారు. రాజారెడ్డి హత్య కేసులో నిందితులు జైలుకు వెళ్లకుండా ఎవరు కాపాడారు? ఎవరిది గొడ్డలి పార్టీ అని ప్రశ్నించారు. తన తండ్రి విషయంలోనూ ఇదే జరిగిందని ఆరోపించారు. అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తానని చంద్రబాబు అన్నారని.. ఆ తర్వాత నాలుగు రోజులకే ప్రమాదంలో వైఎస్ఆర్ మరణించారని తెలిపారు. అవసరమైతే అసెంబ్లీ క్లిప్పింగ్‌లు చూడాలన్నారు. మేం బాధితులం కానీ.. మాపైనే తిరిగి తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.మా చిన్నాన వివేకానందరెడ్డిని తానే హత్య చేశానని చెప్పిన దస్తగిరి ఇవాళ దర్జాగా కారుల్లో తిరుగుతున్నాడని.. చంద్రబాబు లాయర్ లూథ్రానే దస్తగిరికి లాయర్‌గా ఉన్నాడని తెలిపారు. మరి ఎవరిది క్రిమినల్ మైండ్ అని ప్రశ్నించారు. చంద్రబాబు వియ్యంకుడు బాలకృష్ణ గన్ పట్టుకుని టపాటపామని ఇద్దరిని కాల్చిపడేయలేదా? మరి ఎవరిది గన్ కల్చర్ అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కొడుకు హరికృష్ణ యాక్సిడెంట్లో చనిపోతే.. పరామర్శ కోసం వెళ్లి కేటీఆర్‌తో చంద్రబాబు పొత్తులు మాట్లాడలేదా అని ప్రశ్నించారు.

# బొద్దింకల పార్టీ విప్లవం

## బూజుపట్టిన రాజకీయంపై డిజిటల్ ఉద్యమం

### ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త రికార్డు..

### కాంగ్రెస్, బీజేపీలను దాటేసిన 'కాక్రోచ్ జనతా పార్టీ'

ఢిల్లీ : భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ వలన ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ అనే రాజకీయ ఉద్యమం, కేవలం నాలుగైదు రోజుల్లోనే కాంగ్రెస్, బీజేపీ వంటి దేశంలోని అతిపెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి 13.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది ఈ కాక్రోచ్ జనతా పార్టీ. ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు సోమరిపోతులుగా, బొద్దింకలుగా, సమాజ పరాన్నజీవులుగా మారిపోతున్నారని, వారంతా జర్నలిస్టులు, ఆర్‌టీఐ కార్యకర్తలు, సోషల్ మీడియా ముసుగులో వ్యవస్థలపై దాడులు చేస్తున్నారంటూ కామెంట్లు చేశారు. అయితే దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి, రూపాయి పతనం, ఇంధన ధరలు, పేపర్ లీకేజీల సమస్యలతో ఇప్పటికే తీవ్ర అసంతృప్తితో ఉన్న యువతకు ఈ వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. ఇక వ్యవస్థ తమను బొద్దింకలుగా చూస్తే, ఆ బొద్దింకలన్నీ ఏకమైతే ఎలా ఉంటుందో చూపిస్తామంటూ అభిజీత్ దిప్కే అనే వ్యక్తి ఈ 'కాక్రోచ్ జనతా పార్టీ'ని స్థాపించాడు. దీంతో ఈ పార్టీని స్థాపించి సోషల్ మీడియాలో జాయిన్ అయితే కొద్ది గంటల్లోనే ఈ పార్టీకి విపరీతమైన మద్దతు లభించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ తో పాటు, ఎక్స్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియాలలో ఈ పార్టీకి దూసుకు పోతోంది. మరో వైపు ఇది కేవలం ఫన్ కోసం పెట్టిన పార్టీలా కనిపిస్తున్నా, దేశంలోని నిరు ద్యోగం, నీట్ పేపర్ లీకేజీలు, పరీక్షల కుంభకోణాలపై యువత నిరస నను తెలియజేయడానికి 5 ముఖ్యమైన డిమాండ్లను తెరపైకి తెచ్చింది. జడ్జీలకు పదవీ విరమణ తర్వాత ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు కల్పించకూడదని, పార్టీలు మారే ప్రజాప్రతినిధులపై సుదీర్ఘ కాలం పాటు ఎన్నికల నిషేధం విధించాలని, తాము కూడా ఆర్‌టీఐ పరిధిలోకి వస్తామని, పార్లమెంట్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు తప్పుడు వార్తలు ప్రచారం చేసే మీడియా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది.

# వైభవంగా ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

**వాస్తవం : హైదరాబాద్**

పన్నెండు రోజుల పాటు కొనసాగే సరస్వతి అంత్య పుష్కరాలు గురువారం నాడు కాళేశ్వరం పుష్కరఘాట్‌లో వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఉదయం 5.43 గంటల పవిత్ర ముహూర్తంలో తొలిస్నానం ఆచరించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు శ్రీ గోవింద హరి తదితరులు పుష్కర ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో పుణ్యస్నానమాచరించారు. భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు కూడా పుష్కరస్నానం ఆచరించి వేద పండితులు ఆశీర్వాదాలు స్వీకరించారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, ప్రత్యేక అంబులెన్సులు, రవాణా సదుపాయాల వంటి అన్ని ఏర్పాటు





చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పుష్కరాల సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించే భక్తుల కోసం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పలు ధార్మిక సంఘాలు ఉచిత అన్నప్రసాద వితరణ చేస్తున్నాయి, కాళేశ్వరంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ఎండ తీవ్రతనుంచి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు.

**ఆలయ విశిష్టతలు:**

భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకే పానవట్టంపై యముడు (కాళేశ్వరుడు) శివుడు (ముక్తేశ్వరుడు) కొలువై ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత. ఇక్కడ కాళేశ్వరునికి పూజలు చేసిన తర్వాతే ముక్తేశ్వరునికి పూజలు చేయడం ఆనవాయితీ. ముక్తేశ్వర లింగం పైభాగంలో రెండు చిన్న రంధ్రాలు ఉంటాయి. ఎంత నీటితో అభిషేకం చేసినా ఆ నీరు అందులోనే ఇంకిపోవడం ఒక అద్భుతం.



భక్తులు తమ పాపాలు తొలగిపోవడానికి, మృత్యు భయం తొలగిపోవడానికి ఆలయంలోని 'యమ కోణం' (ఒక చిన్న సందు) గుండా వెళ్లడం ఒక ముఖ్యమైన ఆచారం.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## వెలాలలో వ్యవసాయ అవగాహన సదస్సు

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలం: రైతులకు ఆధునిక, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించే లక్ష్యంతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని వెలాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నుండి విచ్చేసిన లిశాస్త్రవేత్త ప్రవంతి మరియు లిహార్టికల్చర్ ఆఫీసర్ రఘునందన్ లి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రైతులతో ముఖాముఖి మాట్లాడారు.శాస్త్రవేత్తలు రైతులకు సమతుల్య ఎరువుల యాజమాన్యంలిపై అవగాహన కల్పిస్తూ, పంటలకు అవసరమైన మోతాదులో చీూఖ ఎరువులు వాడటం వల్ల ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని సూచించారు. అలాగే లినానో యూరియా వినియోగం విధానం, సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా దాని వల్ల కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు.ప్రతి పంటకు ముందు మట్టి పరీక్షలు చేయించుకుని, ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని, దీనివల్ల అనవసర ఖర్చు తగ్గుతుందని తెలిపారు. రసాయనాల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలని, జీవన ఎరువులు, కషాయాలతో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే విధానాలను వివరించారు.తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్ సాగు విధానం,



ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలపై సంపూర్ణ అవగాహన కల్పించారు. భూసారం పెంపొందించడానికి జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులను వేసి దుక్కిలో కలియదున్నడం వల్ల కలిగే లాభాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత్తలు గ్రామంలోని ఆయిల్ పామ్ తోటను సందర్శించి, రైతులకు క్షేత్రస్థాయిలో సాగు మెళకువలు, యాజమాన్య పద్ధతులు ప్రత్యక్షంగా చూపించారు.ఈ అవగాహన సదస్సులో గ్రామ సర్పంచ్ ,డేగ స్వప్న నగేష్ ఉప సర్పంచ్ రాజలింగు వార్డు సభ్యులు,"ాజూరా , స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు
### కేంద్రంలో పరిశీలన

వాస్తవం : తంగళ్ళపల్లి

ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ - జన్ భాగిదారి. కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.తంగళ్లపల్లిమండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు.పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దంపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ కుమార్ అధ్యక్షతన జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట శాస్త్రవేత్త డాక్టర్ ఒ. సంపత్ మాట్లాడుతూ రైతులను ఉద్దేశించి రైతుల వద్దకే శాస్త్రవేత్తలు అనే నినాదంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పిస్తూ పండించే పంటను ఏ విధంగా పండించాలో, పండించే పంటకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పంట వేసిన నుండి పంట చేతి కందే వరకు పంటను ఏ పద్ధతిలో పండించాలో, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి శాస్త్రవేత్త డాక్టర్ ఒ. సంపత్ రైతులకు కొన్ని ముఖ్యమైన సలహాలను సూచించడం జరిగింది. ముఖ్యమైన సలహాలు పంటకు యూరియా వాడకం తగ్గించాలని, నానో ఎరువులు వాడాలని, పంట మార్పిడి పాటించాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు మాత్రమే సాగు చేయాలని, సాగునీటిని ఆదా, సేంద్రి



య వ్యవసాయ పద్ధతులు పాటించాలని మనం పండించే పంటకు ఏ కాలంలో ఎలాంటి మందులు వాడాలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అలా పద్ధతులు పాటించినప్పుడే మనకు అనుకున్న విధంగా పంట చేతికి వస్తుందని పంటకు ఎలాంటి నష్టం కలగదని శాస్త్రవేత్త డాక్టర్ ఒ. సంపత్ తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వేముల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద స్రవంతి- శ్రీనివాస్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి కే సతీష్, ఏ ఈ ఓ ఎన్ హరీష్, డాక్టర్ ఒ సంపత్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ మద్దూరులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



వాస్తవం : మద్దూరు

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 6 నుండి 9వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఈసి,ఎంపిహెచ్ డబ్ల్యు లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఎం.స్వప్న తెలిపారు.ఖాళీలు వివరాలు 6వ తరగతి 40,7వ తరగతి21,8వ తరగతి7,9వ తరగతి14,ఇంటర్మీడియట్ సిఈసి 40,ఎంపిహెచ్ డబ్ల్యు40,ప్రవేశాలు పూర్తిగా ఉచితమని,వసతి,భోజనం,నోట్‌బుక్స్,పాఠ్య పుస్తకాలు,యూనిఫాం,కాస్మెటిక్ ఛార్జీలు ప్రభుత్వమే అందిస్తుందని పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కస్తూర్బా విద్యాలయాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.మద్దూరు మండలంలోని గ్రామీణ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు 9493972765 నంబర్‌ను సంప్రదించవచ్చని స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న ప్రకటనలో తెలిపారు.

# జైపూర్‌లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



వాస్తవం : జైపూర్

జైపూర్, మంచిర్యాల జిల్లా: నవ భారత నిర్మాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లిపార్టీ మండల అధ్యక్షులు చల్ల విశ్వంబర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంతెన లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ పాత ప్రశాంత్, జిల్లా కార్యదర్శి గోనె నర్సయ్యలిలు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు."దేశంలో టెలికాం రంగ విప్లవానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని, కంప్యూటర్ యుగానికి నాంది పలికారని" వారు గుర్తు చేశారు. యువతను దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు."దేశ సమగ్రత, యువశక్తి కోసం పాటుపడిన రాజీవ్ గాంధీ లేని లోటు భారతదేశానికి తీరనిది" అని నేతలు ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# రామగుండంలో సహజ వనరుల దోపిడీ

**○కోర్టు స్టే ఉన్నప్పటికీ అధికార గర్వంతో అక్రమ పనులు**

**○రచ్చ గుట్ట మట్టిని అక్రమంగా తరలిస్తున్న వైనం**

**○బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపణ**

**వాస్తవం : అంతర్గాం :** అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామ శివారులో ఉన్న రచ్చ గుట్ట నుండి మట్టిని అక్రమంగా తరలిస్తు న్నారని, దీనికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన గురువారం మట్టి తవ్వకాలు జరుగుతున్న రచ్చ గుట్ట పరిసరాలను పరిశీలించారు. ఈ గుట్టపై ఎలాంటి తవ్వకాలు జరపవద్దని కోర్టు స్టే ఉన్నప్పటికీ ప్రభుత్వ అండదండలతో ఎమ్మెల్యే ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తు న్నాడని విమర్శించారు. గతంలో లింగాపూర్ సమీపంలో ఉన్న గుట్టను సైతం మట్టిని అక్రమంగా తరలించారని గుర్తు చేశారు. ప్రస్తుతం మట్టి తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లారీల ద్వారా అక్రమంగా తరలిస్తూ రోడ్డు విస్తరణ పనులకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే 20 కోట్ల విలువ చేసే మట్టిని దౌర్జన్యంగా తరలించారని అన్నారు. ఈ విషయంలో కనీసం మైనింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడుతు న్నారని ఆరోపించారు. సహజ వనరులు దోచుకోవడం వల్ల భవిష్యత్తులో పర్యావరణానికి పెను ముప్పు తయారవుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమంగా



సహజ వనరులను దోచుకోవడం సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని... లేదంటే లీగల్‌గా కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. అధికారం అడ్డం పెట్టుకొని అక్రమాలు పాల్పడితే ఊరుకునేది లేదని, భవిష్యత్తులో ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని, ప్రజలు, రైతులు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటారని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ ఆముల పెద్ద శ్రీనివాస్, ఉప సర్పంచ్ కరివేద ప్రవంతి-శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొలిపాక శరణ్య- మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్ పటేల్, గోలి ప్రకాష్, గుడి రమేష్ రెడ్డి, తరుణ్, జాహెద్ పాషా, అల్లి గణేష్, కదర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఈఏపీసెట్-2026 టాపర్ విద్యార్థిని

# రుషికి ఘన సన్మానం

**ప్రతిభకు పట్టుదలే అసలైన బలం : ఎంపీ ఈటల రాజేందర్**

**వాస్తవం: మే 21, గ్రేటర్ హైదరాబాద్**

ఈఏపీసెట్-2026 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే తొలి స్థానం సాధించిన చిలుకానగర్ డివిజన్‌కు చెందిన విద్యార్థిని ఎం. రుషిని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఘనంగా సన్మానించారు. చిలుకానగర్ డివిజన్ నాయకుడు తెలంగాణ సంపత్‌తో కలిసి విద్యార్థినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతిభకు స్థాయి, అంతస్తు, హోదా వంటి అంశా లు ముఖ్యం కాదని, సాధించాలనే తపన,



ఆకాంక్ష, పట్టుదల ఉంటే ఎంతటి విజయాన్నైనా అందుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని రుషి నేటి యువతకు, ముఖ్యంగా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు రుషిని స్ఫూర్తిగా తీసుకుని విద్యాభ్యాసంలో మరింత కృషి చేసి తమ జీవితాలకు బంగారు బాట వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ నాయకులు సంపత్ పాల్గొన్నారు.

## ఎబోలా ఎఫెక్ట్.. భారత్-ఆఫ్రికా శిఖరాగ్ర సదస్సు వాయిదా

ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ కలకలం రేపుతుండటంతో ఢిల్లీలో జరగాల్సిన నాలుగో 'భారత్-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ ' వాయిదా పడింది. మే 28 నుంచి 31 వరకు జరగాల్సిన ఈ సదస్సును ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో , ఉగాండా దేశాల్లో ఎబోలా వ్యాప్తి తీవ్రంగా ఉండటంతో 'ప్రపంచ ఆరోగ్య సంస్థ ' ఇటీవల అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సదస్సును వాయిదా వేయడానికి ముందు భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్‌పర్సన్, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, కీలక నేతలు అందరూ పూర్తి స్థాయిలో హాజరయ్యేలా చూడటంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సదస్సును మరో తేదీకి మార్చడమే మంచిదని ఇరుపక్షా లు నిర్ణయించాయి. ఆఫ్రికాలో ఎబోలాను అదుపు చేయడానికి 'ఆఫ్రికా సీడీసీ' తీసుకుంటున్న చర్యలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించింది.

**గుజరాత్‌లో జరిగే 'ప్రేరణ' కార్యక్రమానికి**

## బూరుగుపల్లి విద్యార్థిని ఎంపిక

**వాస్తవం : గంగాధర మే 21:**



గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి విద్యార్థిని దూలం వెన్నెల (9వ తరగతి) గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో నిర్వహించే ప్రేరణకు ఎంపికైంది. ఈ ప్రయోగాత్మక అభ్యసన కార్యక్రమం జూలై 19 నుండి 26 వరకు జరుగనుంది.ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఆర్ట్, డ్రాయింగ్, కల్చరల్ ఆక్టివిటీస్, సైన్స్‌కు సంబంధించిన పలు అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమానికి ఎంపిక కాగా, అందులో బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఒకరు కావడం గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎలిగేటి మల్లికార్జున్ తెలిపారు. శిక్షణకు సంబంధించిన మొత్తం ఖర్చుతో పాటు రానుపోను ప్రయాణ చార్జీలను కూడా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రేరణ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని దూలం వెన్నెలను గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్, ఉపసర్పంచ్ తిరుపతి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు నగేష్, విజయకుమార్, లక్ష్మీరాజాం, జగదీశ్వర్ రెడ్డి, భూమయ్య, మంజుల, రాయమల్లయ్య, ప్రవీణలత, రాజబాబు, మల్లేశం, సత్యనారాయణ, శ్రీధర్, లత, రజిత, కస్తూరి మాధవి అభినందించారు.


జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు తస్కరించిన అపరిచిత వ్యక్తి

## రూ. 4 లక్షల చోరీ కేసు .... 90 నిమిషాలలో చేదన చాకచక్యం ప్రదర్శించిన హుస్నాబాద్ సీసీ ఎస్ పోలీసులు ..అభినందించిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

వాస్తవం : హుస్నాబాద్



పెన్షన్ ఇప్పిస్తానని నమ్మించిన అపరిచిత వ్యక్తి ఓ వృద్ధురాలి మెడలోంచి సుమారు రెండున్నర తులాల బంగారు గొలుసు( నాలుగు లక్షల విలువగల )ను తస్కరించి పరారైన ఘటన హుస్నాబాద్ లో చోటుచేసుకుంది. కాగా చాకచక్యం ప్రదర్శించిన హుస్నాబాద్ పోలీసులు కేవలం 90 నిమిషాల్లోనే కేసును చేదించి నిందితున్ని పట్టుకొని అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. హుస్నాబాద్ ఏసిపి సదానందం ఈ కేసు కు సంబంధించి విలేకరుల సమావేశంలో చోరీ కేసు వివరాలు వెల్లడించారు. నిందితుడు అల్లెపు కృష్ణ అనే వ్యక్తి ఐలేని లక్ష్మి (76) వృద్ధురాలు బస్ స్టాండ్ ముందున్న గాయత్రి బ్యాంకు వద్ద ఉండడం గమనించి నెలకు రూ. 4000 పెన్షన్ ఇస్తాన ని నమ్మించాడు. బ్యాంకులో ఎంతమంది లైన్ లో ఉన్నారో చూసి వస్తానని చెప్పి బ్యాంకు వద్దకు వెళ్లి వచ్చి వృద్ధురాలి తో, బ్యాంకులో వేరే వ్యక్తికి ఫోటో గురించి పుస్తెలతాడు కా వాలి నువ్వు పుస్తెలతాడు( బంగారు గొలుసు ) ఇస్తే ఫోటో దిగిన తర్వాత తెచ్చి ఇస్తానని చెబుతూనే వృద్ధురాలు లక్ష్మి మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు చైన్ తీసుకొని పరారయ్యాడు. ఎంతకు తిరిగి రాకపోయేసరికి తేరుకున్న వృద్ధురాలు స్థానికులకు విషయం చెప్పింది. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలానికి ఎస్సై లక్ష్మారెడ్డి కానిస్టేబుల్ నరేష్ చేరుకొని సీసీ ఫుటేజీ ఇమేజ్ ను గుర్తించారు. వెంటనే సీసీఎస్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ మరియు వారి బృందం రంగంలోకి దిగి నేర స్థలంలో ఉన్న సీసీ ఫుటేజ్ ను నిర్దేశించి కేవలం ఒకటిన్నర గంటల వ్యవధిలోని హుస్నాబాద్ బస్టాండ్ వద్ద నిందితుడైన అల్లెపు కృష్ణను విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును హుస్నాబాద్ ఏసీపీ సదానందం పర్యవేక్షణలో అత్యంత వేగంగా పర్యవేక్షించి నిందితుడిని పట్టుకున్న సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సీసీ ఎస్ ఎస్ ఐ తిరుపతి,హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, నగేష్ మరియు హుస్నాబాద్ కానిస్టేబుల్ నరేష్ లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



వాస్తవం : వేములవాడ

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే ప్రధానమంత్రిగా శాస్త్ర సాంకేతికం, ఐటి విప్లవం, 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,ఫిర్ మహ్మద్ తుమ్ మధు, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవం చేసి పాతరేశారు

## రిజర్వాయర్లు ఉన్నా ట్యాంకర్లతో దందా : సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్



ప్రారంభోత్సవం చేసిన రిజర్వాయర్లు ప్రజలకు అందుబాటులోకి రాకుండా పాతరేశారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ విమర్శించారు. గురువారం ఎల్ఐసి కాలనీ స్మశాన వాటిక వద్ద ఉన్న 1 ఎం ఎల్ డి సామర్థ్యం గల రిజర్వాయర్ను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. మూడు కోట్ల 68 లక్షలు ఖర్చుపెట్టి 2024 డిసెంబర్ 3న స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారని గుర్తు చేశారు. దాదాపుగా ఏడాదిన్నర కావస్తున్నా ఈ రిజర్వాయర్ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం సిగ్గుచేటన్నారు. గత వారం తలపెట్టిన వాక్ ఫర్ వాటర్ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ పాదయాత్రతో జడిసిన అధికారులు రెండు రోజులు తూతూ మంత్రంగా నీటి సరఫరా చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా జలమండలి అధికారులు రిజర్వాయర్ల ద్వారా నీటి సరఫరాను చేయకుండా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసి నీటి దందాకు తెరలేపారని విమర్శించారు. నేతాజీ పార్క్, సెక్రటేరియట్ కాలనీ వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి 250 నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారని తెలిపారు. కృష్ణారెడ్డి కాలనీలో కూడా ఒక ఎం ఎల్ డి సామర్థ్యం గల రిజర్వాయర్ మొత్తాన్ని జలమండలి అధికారులు పడావు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి పార్టీ మారానని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల గోస కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గుట్ట మీద నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణరావు, శ్రీకాంత్, విటల్, ఆరిఫ్, భానుచందర్, సుమనలిని, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చితే కఠిన చర్యలు




ఎస్సై శేఖర్ రెడ్డి

వాస్తవం : శంకరపట్నం

వరి కొయ్యలను కాలబెట్టడం వలన ఎవరికైనా పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరిగినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రైతులకు పలు సూచనలు చేశారు.వరి పంట కోత అనంతరం పొలాల్లో ఉన్న వరి కొయ్యలను కాలబెట్టడం వలన పర్యావరణానికి, వ్యవసాయానికి, సమాజానికి తీవ్ర నష్టం కలుగుతోంది. ఇటువంటి చర్యల వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని అన్నారు.భూమి సారం తగ్గి, భవిష్యత్ పంటల దిగుబడి తగ్గుతుంది.పంపు మోటార్లు, పైపులు,విద్యుత్ లైన్లు కాలిపోవచ్చు అందువల్ల రైతులు వరి కొయ్యలను కాలబెట్టకుండా ఉండాలని సూచించారు.ప్రతి రైతు బాధ్యతగా వ్యవహరించి ప్రకృతిని కాపాడుతూ, సమాజ రక్షణకు తోడ్పడాలని సూచించారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఎనగందుల నర్సింహులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పాలకవర్గం మూడు రోజుల క్రితం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసిన ఉపాధి హామీ రోడ్డు పనులు ఈరోజు అధికారికంగా ప్రారంభమయ్యాయి. దాదాపు 100 మంది మహిళా, పురుష కూలీలు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు శ్రమించి రోడ్డు పనులను వేగంగా పూర్తి చేశారు.గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి బైపాస్ రోడ్లు ఇంకా రెండు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్లు ఏర్పడితే గ్రామ పరిసర ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు ఇల్లు నిర్మించుకునే వారికి కూడా అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బంధారం బాల్‌రెడ్డి, వార్డు సభ్యుడు చెన్నయ్య, పట్టా భూముల వ్యవసాయదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. పనులు వేగంగా పూర్తవుతున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.



# నేడే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

### జిల్లాలోని ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న జిల్లా స్థాయి సభ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించడంతో పాటు ప్రతీ వారం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణ రగుడు సమీపంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అలాగే యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా సాయంత్రం 06.00 గంటలకు సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్ డిఓ రాజేందర్ రెడ్డి, డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీపీఆర్ఓ ఏడుకొండలు,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్‌ను సన్మానించిన రెవెన్యూ కార్యాలయం అధికారులు, సిబ్బంది



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం రెవెన్యూ కార్యాలయానికి నూతనంగా వచ్చినటువంటి తహసిల్దార్‌ను రెవెన్యూ కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గిర్దవార్ గుంట రమేష్ మాట్లాడుతూ అంతర్గాం తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తూము రవీందర్ పటేల్ నేడు బదిలీపై వెళ్లడంతో తన స్థానంలో నూతనంగా వచ్చినటువంటి తహసిల్దార్ పడాల ప్రసాద్ కు మా అంతర్గం రెవెన్యూ కార్యాలయం తరఫున మండల ప్రజలు తరఫున ప్రత్యేకంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగిందని గిర్దవార్ గుంట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దవార్ గుంట రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జిపిఓల జిల్లా అధ్యక్షులు మద్రి శంకర్ స్వామి, సర్వేరు లలిత, కంప్యూటర్ ఆపరేటర్ లు వేణు, సతీష్ కుమార్, వినోద, శైలజ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ

### 35 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



వాస్తవం : హుస్నాబాద్

దేశ సమైక్యత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేసి,దూర దృష్టితో విద్యారంగంలో నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన నాయకుడు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. హుస్నాబాద్ మండలంలోని కిషన్ నగర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని తెలిపారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి పునాది వేసి భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక దిశగా తీసుకెళ్లారని అన్నారు. యువతకు ఓటు హక్కు కల్పిస్తూ ఓటు వయస్సును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేసి గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. విద్యా రంగంలో నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవకాశాలు కల్పించారని చెప్పారు. దేశ సమైక్యత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేసిన దూరదృష్టి నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అనంతరం ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పోలు సంపత్ సర్పంచులు వేల్పుల సంపత్ ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజు హుస్నాబాద్ ఏ ఎం సి డైరెక్టర్స్ బొంగుని శ్రీనివాస్ పోతుగంటి బాలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్న రాజు గ్రామ శాఖ అధ్యక్షులు అలుఓజు కుమారస్వామి, పంపర సంపత్ సంఘ శ్రీధర్, ఉమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బెజ్జంకి బాబు, గాలిపల్లి శ్రీనివాస్ కొడముంజ మహేందర్, రమేష్ నాయక్, పోగుల రాజకుమార్,లోకిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సనుగులలో బడి బాట



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 నివేదికలో ప్రభుత్వ పాఠశాలల పట్ల వాటి బలోపేతానికి తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెలుతున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొని విద్యాభివృద్ధి చేయాలని కోరారు.ప్రభుత్వం కల్పించే ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, ఉచిత నోటు పుస్తకాలతో పాటుగా మధ్యాహ్నం భోజనం లాంటి పథకాలను వినియోగించుకోవాలని కోరారు.నాణ్యమైన విద్య అనుభవం కలిగిన ఉపాధ్యాయులతోనే సాధ్యమని, కావున ప్రభుత్వ బడులలో మీ పిల్లల్ని చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు అయేషా, సర్పంచ్ బొడిగె లావణ్యా–అనిల్, ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడికి వినతి



వాస్తవం : ఎన్టీపీసీ మేడిపల్లి

రామగుండం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు శ్రీ వడ్డేపల్లి రాంచందర్‌కు బిఎంఎస్ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. 2019, 2022 సంవత్సరాల్లో జరిగిన ఒప్పందాల ప్రకారం సీనియర్ కార్మికులకు ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, ఐటీఐ పూర్తి చేసిన కార్మికులను గుర్తిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. సీనియర్ ఐటీఐ కార్మికులను పక్కన పెట్టి కొత్తగా వచ్చిన వారిని స్కిల్డ్ కార్మికులుగా నియమిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే 2023లో చేరిన డిపెండెంట్ కార్మికులు 240 రోజుల సేవ పూర్తి చేసి మూడేళ్లు గడిచినా వారికి రావలసిన అలవెన్సులు ఇప్పటికీ చెల్లించడం లేదని తెలిపారు.ఆన్‌లైన్ కాంట్రాక్టర్ల వల్ల కూడా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇఎస్ఐ, పీఎఫ్ ఖాతాలను విశాఖపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో నిర్వహించడం వల్ల స్థానిక కార్మికులు లీవులు, వైద్య సదుపాయాలు మరియు ఇతర బెనిఫిట్స్ పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై ప్రశ్నించేందుకు కాంట్రాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు.ఈ సమస్యలపై తక్షణమే విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ టి.శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ జి.పురుషోత్తం మిట్టపల్లి సతీష్ కోరారు.అనీల్ పవన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబరు 11లోని భూమి ముమ్మాటికి దేవాలయానిదే

## దేవునికే శఠగోపం పెట్టాలని చూస్తున్న దేవాదాయ శాఖ

వాస్తవం : మాడ్గుల

రంగారెడ్డి జిల్లా మాడుగుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ దేవాలయ భూములకు రక్షణ కరువైంది సర్వే నెంబర్ 11లో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి దేవాలయ భూమిలో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నాడని పలు పత్రికలలో రావడంతో దేవాదాయశాఖ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ఏం చేశారని సర్వే నెంబర్ 11 లో భూమిపై ఇప్పటివరకు అధికారులు స్పష్టత ఇవ్వలేదని ఆ భూమి దేవాదాయ అధికారులు చెన్నకేశయ్య స్వామిది కాదంటున్నారని గ్రామ ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి అసలు ఆ భూమి చెన్నకేశవ స్వామి దేవాలయానికి చెందినదా.కాదని గ్రామ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు దీనిపై స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.954 ఖాస్రా పహాణీ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 11 లోని భూమి చెన్నకేశవ స్వామి దేవాలయం పేరు మీద నమోదై ఉంది. రెవెన్యూ రికార్డుల పరంగా ఇది దేవాలయ భూమిగానే గుర్తించబడింది. అయితే, ప్రస్తుత రెవెన్యూ అధికారులు మాత్రం ఈ భూమి చెన్నకేశవ స్వామి దేవాలయానికి సంబంధించినది కాదని చెబుతుండటంతో దేవాదాయ శాఖ అధికారులు చెన్నకేశవస్వామి దేవునికే శఠగోపం పెట్టే ప్రయత్నంలో ఉన్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఈ భూమి మా తాత ముత్తాతల కాలం నుండి సర్వే నెం.11 చెన్నకేశవ స్వామి దేవాలయ భూమిగా రెవెన్యూ రికార్డులో నమోదయి ఉన్నది.1954 ఖాస్రా పహాణీలో స్పష్టంగా దేవాలయం పేరు ఉంది. రికార్డుల్లో దేవాలయం పేరు మీద నమోదయి ఉన్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు కుమ్మక్కై ఈ భూమి దేవాలయానికి సంబంధించినది 'కాదు' అనడం అన్యాయం అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవుని భూములకే రక్షణ కరువైతే ఇక మిగతా వాళ్ళ పరిస్థితి ఏంటి అని దేవాదాయ భూముల పరిరక్షణ చట్టం ప్రకారం దేవాలయాలకు చెందిన భూములను ఇతరులు ఆక్రమించడానికి వీల్లేదు. రికార్డుల్లో దేవాలయం పేరు ఉన్నప్పటికీ అధికారులు నిరాకరించడం పలు అనుమానాలకు తావిస్తోందని భక్తులు, గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు స్పందించి 1954 ఖాస్రా పహాణీతో పాటు సెటిల్‌మెంట్ రికార్డులు, ప్రస్తుత 1-బి పహాణీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నెం. 11 పై నెలకొన్న అనిశ్చితిని తొలగించాలని, దేవాలయ భూమిగా తేలితే సరిహద్దులు నిర్ణయించి బోర్డు ఏర్పాటు చేయాలని ఇర్విన్ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి దేవుని భూములను కాపాడాలని భక్తులు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు



# శంకరపట్నంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

వాస్తవం : శంకరపట్నం

నవ భారత నిర్మాత, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు."దేశంలో టెలికాం రంగ విప్లవానికి, శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని, కంప్యూటర్ యుగానికి నాంది పలికారని" వారు గుర్తు చేశారు. యువతను దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు ఓటు హక్కు వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు."దేశ సమగ్రత, యువశక్తి కోసం పాటుపడిన రాజీవ్ గాంధీ లేని లోటు భారతదేశానికి తీరనిది" అని నేతలు ఉద్ఘాటించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, గట్టు తిరుపతి గౌడ్, గోపగోని బసవయ్య గౌడ్, ఊకంటి మధుకర్, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గొట్టే మధు, కవ్వ పద్మ, గాజుల మహేష్, ఇస్సాముద్దీన్, చంద్రమౌళి, రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.



# తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం చర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

### మహిళా కార్మికుల మండల కన్వీనర్‌గా షారోని ఎన్నిక

### మండల ప్రధాన కార్యదర్శిగా బందెల చంటి, మండల అధ్యక్షులుగా దొడ్డి హరినాగవర్మలు ఏకగ్రీవంగా ఎన్నిక







వాస్తవం : చర్ల

తెలంగాణ వ్యవసాయ, గ్రామీణ కార్మిక సంఘం మహిళా కార్మికుల మండల కన్వీనర్ గా ఉడుగుల షారోని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన మండల కార్యదర్శిగా బందెల చంటి, అధ్యక్షులుగా దొడ్డి హరినాగవర్మ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తెలిపారు,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల సమస్యల పై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు, ఉపాధి కార్మికులను రెండు సార్లు ఫోటోలు తీసే పద్దతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు, పోడు సాగుదారుల హక్కుల కోసం ఉద్యమిస్తామని తెలిపారు.

# సర్‌తో సరైన ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు



పొన్న వెంకటరమణ

వాస్తవం : రాజేంద్రనగర్

ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తో సరైన ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని రాష్ట్ర ఎస్ ఐ ఆర్ సహ ఇంచార్జ్ పొన్న వెంకటరమణ, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వెంకటరమణ, తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ అనేది ఓటర్ జాబితాను సరిచేసే ప్రత్యేక తనిఖీ కార్యక్రమమని తెలిపారు. దీనివల్ల అసలైన ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు ఉండేలా అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా దొంగ ఓట్లు తొలగించబడి ఎన్నికలు న్యాయపరంగా జరుగుతాయని పేర్కొన్నారు. పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి బస్తీలో, కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు సంబంధించిన పలు సూచనలను, సలహాలను నాయకులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నారా గూడెం మల్లారెడ్డి, పొన్నెమోని మల్లేష్ యాదవ్, రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహ, మజర్, ప్రభుదాస్, బాబు, రామారావు, శేఖర్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
JOURNALISTS SANKSHEMA SANGAM
JSS
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# అగ్నికి ఆహుతైన వరి పంటలు, గడ్డివాము, బోరు దగ్ధం

వాస్తవం : ఇల్లంతకుంట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదం పలువురు రైతులను తీవ్ర నష్టంలోకి నెట్టింది. గ్రామానికి చెందిన కైరి పరుశురాం సాగు చేసిన సుమారు ఒక ఎకరం వరి పంట మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న పొలం వైపు నుంచి వచ్చిన మంటలు వేగంగా వ్యాపించి పంటను కాల్చివేశాయి. అంతటితో ఆగకుండా పొలంలో ఉన్న స్టార్టర్లు, బోరు మోటార్, విద్యుత్ వైర్లు, కూడా అగ్నికి ఆహుతయ్యాయి. కైరి పరుశురాం తో పాటు చుట్టు పక్కల ఉన్న మరో ఐదుగురు రైతు కుటుంబాలు కూడా ఈ అగ్ని ప్రమాదంతో నష్టపోయాయి. దారవేణి దేవయ్యకు చెందిన వరి కుప్ప వేసుకున్న గడ్డి పూర్తిగా కాలిపోగా దారవేణి ఎల్లయ్య కు చెందిన రెండు వరి కుప్పలు గడ్డివాములు మంటల్లో దగ్ధమయ్యాయి. అలాగే దారవేణి శ్రీనివాస్ కు చెందిన బోరు, స్టార్టర్లు, వోల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా కాలిపోయాయి. ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంటలు, కూడబెట్టుకున్న వ్యవసాయ సామగ్రి క్షణాల్లో బూడిద కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# మండేపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



వాస్తవం : తంగళ్ళపల్లి

మండేపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సర్పంచ్ గాధగోని సాగర్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండల కారణంగా డీహైడ్రేషన్ కాకుండా ఎక్కువగా నీరు తాగాలని సూచించారు. కూలీల కోసం పందిర్లు, గ్రీన్ షేడ్ నెట్స్ ఏర్పాటు చేసి, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

వాస్తవం : చందుర్తి

కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం దేశ ప్రధాని స్వర్గీయ దివంగిత రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గొట్టె ప్రభాకర్ మాట్లాడుతూ....చిన్నప్రయాణంలో రాజీవ్ గాంధీ దేశ ప్రధాని గా శాస్త్ర సాంకేతిక, శాటిలైట్ ప్రవేశించి ఆన్ లైన్, వెబ్ సెట్ , డిజిటల్ అమలు చేసి ఆధునాతన యుగానికి నాంది పలికాలని గుర్తు చేశారు. ఉగ్రవాదులకు బలైన రాజీవ్ గాంధీ బాధాకరమని అన్నారు.రాజీవ్ గాంధీ దిశ నిర్దేశంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి, నాగం కుమార్, అంచ రాంరెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పులి సత్యం గౌడ్, నాగుల శంకర్, ఇందూరి మధు, ఇసరి శ్రీనివాస్, న్యాత నవీన్, ప్రసాద్, రవి, సంటి యేసుదాసు, కటుకం మల్లేశం, లక్ష్మారెడ్డి, నేతికుంట జలపతి, ప్రవీణ్, రవీందర్, మోహన్, లచ్చయ్య, మర్రి కృష్ణ, వేల్పుల దేవస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# పుష్కర భక్తులకు మార్కెట్ కమిటీ చలివేంద్రం



వాస్తవం : కాటారం

కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని భక్తుల దాహార్తి తీర్చేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కాటారం ఆధ్వర్యంలో నస్తుర్పల్లిలో ప్రత్యేక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో పుష్కరాలకు వచ్చే భక్తులకు నిరంతరం చల్లని తాగునీరు అందిస్తున్నారు.సరస్వతి పుష్కరాలకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తుండటంతో ఎండ తీవ్రత కారణంగా ఇబ్బందులు ఎదురుకాకుండా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. నస్తుర్పల్లిలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం పుష్కర భక్తులకు ఎంతో ఉపశమనం కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మద్దూరులో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

వాస్తవం : మద్దూరు

మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను మద్దూరు మండల అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముస్త్యాల మనోహర్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డిలతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సుందరగిరి సత్యనారాయణ, ఇట్టబోయిన కనకచంద్రం,మద్దూరు యూత్ అధ్యక్షుడు ఆలేటి సురేష్,వివిధ గ్రామాల వార్డు సభ్యులు ఎర్ర బచ్చల శ్రీకాంత్, నల్లగోపుల రాజు గౌడ్,మల్లిగారి రంజిత్, గుండెగొని రాకేష్ గౌడ్,మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజు,నాయకులు దాసరి పద్మా రెడ్డి, నిరటి కిషోర్, కోడిపల్లి సురేష్,చిలక రాంబాబు,బూరుగు రాజు, బోయిని రాంబాబు,రాచకొండ సాయిలు, శ్రీశైలం, బచ్చల శ్రీనివాస్,ఎండి మౌలానా,బొద్దు బాబు, కొత్త దినేష్, బొద్దు ప్రదీప్, గంధమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ స్తంభంపై వేలాడుతున్న తాటి మట్ట



## ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తుల ఆందోళన

వాస్తవం : మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామంలో వారం రోజుల క్రితం వీచిన ఈదురు గాలులకు తాటి చెట్టు నుంచి ఊడిన మట్ట విద్యుత్ స్తంభంపై పడింది. అయినప్పటికీ విద్యుత్ అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.విద్యుత్ తీగలకు ఆనుకొని తాటి మట్ట వేలాడుతుండడంతో ఎప్పుడు తెగి కింద పడుతుందో,షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు బిక్కు బిక్కుమని భయపడుతున్నారు. ముఖ్యంగా ఈ దారి గుండా వెళ్ళే చిన్నారులు,ఇంటి అవసరాలకు వెళ్లే మహిళలు ప్రాణభయంతో వణుకుతున్నారు.ఈ విషయమై అధికారులకు చెప్పినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు లేదా గ్రామ పంచాయతీ పాలకవర్గం స్పందించి స్తంభంపై వేలాడుతున్న తాటి మట్టను తొలగించి ప్రమాదం నుంచి కాపాడాలని కోరుతున్నారు.

# లద్నూరులో అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడ్డ గుర్తుతెలియని వ్యక్తి

## కేకలు వేయడంతో పరార్

## 100కు ఫోన్ చేసినా స్పందన లేదు

## రాత్రి పెట్రోలింగ్ పెంచాలని బాధితుల డిమాండ్

వాస్తవం : మద్దూరు

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం లద్నూర్ గ్రామంలో గురువారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఒక ఇంట్లోకి చొరబడ్డాడు.వేసవి కావడంతో బోగి ఐలయ్య తన భార్య లక్ష్మి,కూతురుతో కలిసి ఇంటి ఆవరణలో నిద్రిస్తున్నారు.అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆవరణలోకి వచ్చి నిద్రిస్తున్న వారి కాళ్ళు, మెడపై ఫోన్ లైట్ వేశాడు. దీన్ని గమనించిన ఐలయ్య కూతురు కేకలు వేయడంతో ఐలయ్య, ఆయన భార్య లేచి గట్టిగా అరవడంతో ఆ వ్యక్తి వెనుక గల్లీ గుండా పరుగెత్తాడు.శబ్దం విని చుట్టుపక్కల వారు లేచి వెంబడించినా గల్లీలలో నుంచి తప్పించుకుని పారిపోయాడు.ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొంది.బాధితుడు ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో రాత్రి వేళల్లో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించిందని తెలిపారు. రాత్రి 2:43 నిమిషాలకు 100కు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించి,ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు.



# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## ఎపిఎ జి.యం



వాస్తవం : రామగిరి

సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి,సమిష్టి కృషితో,పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు.ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు.అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ,అంకిత భావంతో పని చేయాలని అన్నారు.భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు,సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.యువ ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ,ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ,సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి,సమిష్టి కృషితో నాణ్యత,ఉత్పత్తి,ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని, కోరారు.ఈ సమావేశంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి రూపొందించిన ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు,సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.ఇట్టి అవగాహన కార్యమాన్ని అన్ని బదిలీ(షిఫ్ట్) లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వివరించారు.కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు,కోట రవీందర్ రెడ్డి,ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య,ఎస్వోటు జియంలు బండి సత్యనారాయణ,బి.వి.సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్,ఐఈడి జియం బి.టి.మురలీ కృష్ణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఫైనాన్స్ అధికారి భరత్,ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్,మేనేజర్ పెంచలయ్య,డి వై పిఎం సునీల్ ప్రసాద్,పిట్ సెక్రెటరీలు గంగాధర్,కొమురయ్య ఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# వార్డుసమస్యలు తీర్చాలని కమిషనర్కు కౌన్సిలర్ వినతి



వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో వార్డు సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆ వార్డ్ కౌన్సిలర్ పైతరగారిఊర్మిల దుర్గేష్ వినతి పత్రం సమర్పించారు. తమ వార్డులో ఎన్నో సమస్యలు ఉన్నాయని అందులో ముఖ్యమైనవి కాలనీలో నల్ల పోచమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరుకుందని దాని స్థానంలో నూతన భవనం నిర్మించాలన్నారు. అలాగే అంబేద్కర్ రాజనర్సింహ కమ్యూనిటీ హాల్ శిథిలా వస్తాకు చేరుకుందని దాన్ని స్థానంలో కొత్త భవనం నిర్మించాలని పేర్కొన్నారు. అలాగే బాబా నగర్ కాలనీలో మూడు బోర్లు, సత్య సాయి కాలనీలో ఒక్క బోరు వేయించాలని కోరారు. ఇంకా కాలనీలో 35 విద్యుత్ స్తంభాలు వేసి వాటికి లైట్లు వేయించాలని పేర్కొన్నారు. ఇవన్నీ కాకుండా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన మున్సిపల్ కమిషనర్ కు వినతి చేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

## కాంగ్రెస్ నాయకుల నివాళులు



వాస్తవం : చర్ల

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణపురం రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర జరిగిన షామావేశం లో విజయ్ నాయుడు మాట్లాడుతూ సాంకేతిక విప్లవం భారతదేశంలో టెలికాం విప్లవానికి, కంప్యూటర్ యుగానికి రాజీవ్ గాంధీనే ఆద్యుడన్నారు .18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించారని .నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించారన్నారు.స్థానిక సంస్థలు,పంచాయతీ రాజ్ వ్యవస్థల బలోతీకరణకు రాజ్యాంగ సవరణలు తెచ్చారని దేశానికి వారు అందించిన సేవలను ఈ వేదికగా ప్రజలకు తెలియచేసారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ జెనరల్ సెక్రెటరీ నల్లపు దుర్గ ప్రసాద్ డీసీసీ ఉపా అధ్యక్షులు చీమల మరి మురళి డీసీసీ జనరల్ సెక్రెటరీ సోడి చలపతి మరియు బీసీ సెల్ రమణ ఎస్సీ సెల్ కారంపూడి సల్మాన్ ఎస్టి సెల్ తాటి రామ కృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందుల రమేష్ మునేని అరవింద్, పోలిన లంక రాజు, బ్రహ్మానంద రెడ్డి, గుండె పూడి భాస్కర్ రావు, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మునిగల సాగర్, పూజారి రమణయ్య, మునిగలవేంకన్న, నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అభిమాన సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత




వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలోని డిసిర్బీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య యాక్సిస్ బ్యాంక్లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే చేతుల మీదుగాదేవయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ....విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని, దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రత చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ లు కె నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం



వాస్తవం : మోత్కూర్

మోత్కూరు 21 జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి హర్షం వ్యక్తం చేసింది. గురువారం ఈ మేరకు మోత్కూరు లో స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బీసీ నాయకులతో ఆ సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన కులాలు విద్యా, ఉద్యోగ ,ఆర్థిక సామాజిక అభివృద్ధికి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఈ లెక్కలు అవసరమన్నారు. ఏ కులం ఏ రంగంలో వెనుకబడి ఉందో దాని అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునే నిర్ణయాలకు కులాల లెక్కలు చాలా అవసరమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగోండ మత్స్యగిరి, గ్రంథాలయం చైర్మెన్ కోమటి మత్స్యగిరి, స్థానిక నాయకులు బయ్యని రాజు, చిలకమర్రి బాబుచారి, నల్ల నాగయ్య,మర్రి ఆనందం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.


